క్లుప్తంగా

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



కార్వేటినగరం: మండల కేంద్రంలోని బాలాజీ నగర్‌లో వెలసి ఉన్న శ్రీ షిరిడీ సాయినాథుని ఆలయంలో వసంత పంచమిని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. స్వామివారిని పట్టుపీతాంబరాలు,సుగంధభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. బాబాను పెద్ద సంఖ్యలో భక్తులు, ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామి కుమార్తె, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు కృపాలక్ష్మి, ఎంపీపీ లత దర్శించుకున్నారు. ఆలయ అధ్యక్షుడు బాలాజీ ఆధ్వర్యంలో అర్చకులు రావూరి రవి తీర్థ ప్రసాదాలను అందించారు.

వైభవంగా కుంభాభిషేకం



ఆలయంలో కొలువైన కామాక్షమ్మ అమ్మవారు

వరదయ్యపాళెం: మండలంలోని అంబూరులో నూతనంగా నిర్మించిన శ్రీకామాక్షమ్మ అమ్మవారి ఆలయ కుంభాభిషేక ఉత్సవాలు వైభవంగా జరిగాయి. గురువారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, శిఖర స్థాపన పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ధర్మకర్త సాయిరెడ్డి, ప్రధాన ఆలయ నిర్మాణ దాత ప్రసన్నకుమార్ రెడ్డి స్వాగతం పలికారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్లు దయాకర్ రెడ్డి, విద్యానాథరెడ్డి, మండల మాజీ కన్వీనర్ పాల సుబ్రమణ్యం రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, శివ, ఎస్‌ఐ నాగార్జున రెడ్డి ఉన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



గ్రీన్ అంబాసిడర్లకు దుస్తుల పంపిణీ

పాలసముద్రం : గ్రామాల్లో పారిశుధ్య సమస్య తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్త నుంచి సంపద తయారీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టా వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, సర్పంచ్ గాలి మహేష్ బాబు తెలిపారు. గురువారం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఆవరణలో గ్రామస్తులు, గ్రీన్ అంబాసిడర్లతో సమావేశం నిర్వహించారు. వైస్ ఎంపీపీ మాట్లాడుతూ చెత్త సేకరణతో గ్రామాల్లో పారిశుధ్య సమస్య తీరడంతో పాటు చెత్త నుంచి ఎరువులు తయారు చేసి విక్రయిస్తే పంచాయతీకి ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్లకు దుస్తులను వితరణగా అందజేశారు.

28న ద్విచక్ర వాహనాల వేలం

కార్వేటినగరం: ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పాలసముద్రం, శ్రీరంగరాజ పురం, వెదురుకుప్పం , కార్వేటినగరం మండలాల్లో వివిధ కేసుల్లో సీజ్ చేసిన 12 ద్విచక్ర వాహనాలను ఈనెల 28వ తేదీ వేలం వేయనున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు. గురువారం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ రోజు ఉదయం 10.30 గంటలకు వేలం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు కార్యాలయంలో ముందస్తు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొన వచ్చని తెలిపారు.

అభ్యసనా సామగ్రి పంపిణీ

వెదురుకుప్పం: మండలంలోని బొమ్మయ్యపల్లె ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు స్థానిక సర్పంచ్ చొక్కా గోవిందయ్య అభ్యసనా సామగ్రిని అందజేశారు. 40 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ప్యాడ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



శ్రీకాళహస్తి: పట్టణంలోని జైహింద్ పురానికి చెందిన నక్కా రంగయ్య, పానగల్ సమీపంలోని రాములవారివీధికి చెందిన మణి గురువారం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్‌రెడ్డిని పంపి, దహనక్రియలకు రూ.10 వేల చొప్పున ఇరు కుటుంబాలకు అందజేశారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని వారికి తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



నగరి కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న జడ్జి విష్ణుశర్మ



జీడీనెల్లూరు : మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీదేవి

నగరి : నగరి, గంగాధరనెల్లూరు నియోజకవర్గాల్లో గురువారం గణతంత్ర దిన వేడుకలు మిన్నంటాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. నగరి జూనియర్ సివిల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జడ్జి ఎస్.విష్ణు శర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ వెంకట్రామిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రతిభ చూపిన ఐదుగురు సిబ్బందికి ప్రశంసా పత్రాలు, నగదు బహుమతి అందజేశారు. మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం , వైస్‌చైర్మన్‌లు బాలన్, వెంకటరత్నం, కౌన్సిలర్లు దయానిధి, గోపాల్‌రెడ్డి, ఇంద్రయ్య, కోఆప్షన్ సభ్యులు ఎస్‌సీ ఆనంద్‌కుమార్, హమీద్, ఎల్లప్పరెడ్డి, మేనేజర్ శేఖర్, డీఈ నరేష్, ఏఈలు రమేష్, నవీన్ పాల్గొన్నారు. ఏరియా ఆస్పత్రి ఆవరణలో మెడికల్ సూపరింటెండెంట్ బాలకృష్ణ నాయక్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రతిభ చూపిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆస్పత్రి కమిటీ డైరెక్టర్ కృష్ణమూర్తి, ఆర్‌ఎంవో గోపాల్, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజారత్నమ్మ, సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ వద్ద సీఐ శ్రీనివాసంతి జెండా ఆవిష్కరించారు. ఎస్‌ఐలు శివశంకర్, ఏఎస్‌ఐలు, పోలీసులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జునరావు, ఫైర్ స్టేషన్ ఆవరణలో అగ్నిమాపక అధికారి మస్తాన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వేణు గోపాల్, మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌వో శేషగిరి రావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీలు కన్నియప్ప, వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

గంగాధరనెల్లూరు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీదేవి, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఇన్బనాథన్, పోలీసుస్టేషన్లో ఎస్‌ఐ శ్రీనివాసరావు, ఎంఆర్సీలో ఎంఈఓ రాజేంద్రన్, సింగిల్‌విండో కార్యాలయంలో సీఈఓ విజయ కుమార్, డీసీసీ బ్యాంకులో మేనేజర్ మహేష్, మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంచారు. ఎంపీపీ అనితారెడ్డి, వైస్‌ఎంపీపీ హరిబాబు, దామోదరశెట్టి, ఎంపీటీసీ సభ్యురాలు భారతిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం : రెవెన్యూ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ బాబు, ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఎంపీడీఓ ఎస్ విద్యావతి జెండా ఆవిష్కరించారు. ఐకేపీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఏపీఎం పరిద్ మస్తాన్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, వైస్ ఎంపీపీ పీ.శేఖర్ యాదవ్, ఎంపీటీసీ సభ్యుడు గోవిందరాజ్ పాల్గొన్నారు.

నింద్ర మండలంలో..

నింద్ర: తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అమరేంద్రబాబు జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ దీప, సీఐ కార్యాలయంలో సీఐ రాజశేఖర్, ఎస్‌ఐ సుబ్బమ్మ, నింద్ర సచివాలయంలో సర్పంచ్ వసంతబాబురెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పుత్తూరులో..

పుత్తూరు రూరల్: మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కేఎల్‌ఎన్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. చైర్మన్ ఏ.హరి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ చైర్మన్ డి.శంకర్, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎస్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులురెడ్డి జెండాను ఎగురవేశారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. జూనియర్ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు జెండాను ఎగురవేశారు. అధ్యాపకులు అమ్ముదేవి, అపరంజి ప్రసంగించారు. జయప్రసాద్, అమరేశ్వర్‌రెడి, మునస్వామి, రాజేంద్రప్రసాద్, సునీత తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం మండలంలో..

కార్వేటినగరం: ఎంపీడీవో, తహసీల్దార్, మండల విద్యావనరుల కార్యాలయం, పంచాయతీ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాలను ఎగుర వేసి గణతంత్ర దిన వేడుకలను జరుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఎంపీపీ లత, ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణ స్వామి కుమార్తె, వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు కృపాలక్ష్మి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ ధనంజయవర్మ, ఎంపీడీవో మోహన్‌మురళి, తహసీల్దార్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్), ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాళ్లు పురుషోత్తం, విజియులురెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

వడమాలపేట : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్రమణ్యం, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ అరుణ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ రామాంజనేయులు, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ పద్మావతి, పశువైద్య శాల వద్ద డాక్టర్ మురళీధర్‌రెడ్డి, పీహెచ్‌సీ వద్ద డాక్టర్ చక్రపాణి, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి విజయకుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్స్‌పల్ బాలసుబ్రమణ్యం జాతీయ జెండా ఎగుర వేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల సేవలను గుర్తుచేసుకున్నారు.

విజయపురంలో..

ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ సతీష్, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈఓ ఆంజనేయులు, పోలీసు స్టేషన్ వద్ద ఎస్‌ఐ నరేష్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

ఎస్సార్‌పురంలో..

శ్రీరంగరాజపురం : మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ షబ్బీర్‌బాషా జాతీయజెండా ఎగురవేశారు. పాఠశాలల్లో ఆటలపోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.

వెదురుకుప్పం: ఎంపీడీఓ కార్యాలయంలో ఈఓపీఆర్డీ పురుషోత్తం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుల్లారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మాంబేడు, బొమ్మయ్యపల్లె, నల్లవెంగనపల్లె, బ్రాహ్మణపల్లె, పచ్చికాపల్లం గ్రామ సచివాలయాల్లో సిబ్బంది గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డీటీ కోమల, జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, వైస్ ఎంపీపీలు రమణ, విజయ, అధికారులు పాల్గొన్నారు.



నగరి ఏరియా ఆస్పత్రిలో..



వెదురుకుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో..



పుత్తూరు: జెండాను ఎగుర వేస్తున్న కమిషనర్



నగరి: డిగ్రీ కళాశాలలో..



నగరి : బహుమతి అందిస్తున్న కమిషనర్



నగరి : పోలీస్ స్టేషన్‌లో ..



ఎస్సార్‌పురం తహసీల్దార్ కార్యాలయం వద్ద..



వడమాలపేట: ఎంపీడీఓ కార్యాలయంలో



పుత్తూరు జూనియర్ కళాశాలలో..



పాలసముద్రం : ఎంపీడీఓ కార్యాలయం వద్ద



కార్వేటినగరం ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



నగరి : తహసీల్దార్ కార్యాలయం వద్ద..



నింద్ర తహసీల్దార్ కార్యాలయం వద్ద..

సమరయోధుల ఆశయాలను నెరవేర్చాలి



బహుమతులు అందజేస్తున్న జడ్జి రాఘవేంద్ర

పుత్తూరు రూరల్: స్వాతంత్ర సమర యోధుల ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి ఎన్‌సీ రాఘవేంద్ర పేర్కొన్నారు. స్థానిక సబ్ కోర్టు ఆవరణలో గురువారం జడ్జి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవం వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.గోపాలకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు మొగ్గు చూపాలి



గ్రానైట్ పాలిషింగ్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

గంగాధరనెల్లూరు: యువత పరిశ్రమల స్థాపన వైపు మొగ్గు చూపాలని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పిలుపునిచ్చారు. జీడీనెల్లూరుకు సమీపం ఏపీఐఐసీ ప్రాంగణంలో రూ.3.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రానైట్ పాలిషింగ్ యూనిట్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన పెడకంటి పల్లెకు చెందిన చంద్రమోహన్, డేవిడ్ ప్రభుత్వం అందించిన చేయూతతో గ్రానైట్ పాలిషింగ్ యూనిట్‌ను నెలకొల్పడం అభినందనీయమన్నారు. పరిశ్రమల స్థాపనకు ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం 45 శాతం, కేంద్ర ప్రభుత్వం 15 శాతం సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. పరిశ్రమల స్థాపనతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. యువత ఉద్యోగం కోసం పాకులాడకుండా పరిశ్రమలు స్థాపిస్తే ఎంతో మందికి ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు. జీడీనెల్లూరు ఏపీఐఐసీలో మరింత మంది పరిశ్రమలు స్థాపనకు ముందురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మెన్ ఎంసీవిజయానందరెడ్డి, వేపంజేరి మాజీ ఎమ్మెల్యే గాంధీ, ఎంపీపీ అనితారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, సింగిల్‌విండో అధ్యక్షుడు బాబురెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ గుణశేఖర్‌రెడ్డి, దామోదరశెట్టి, డీసీసీబీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అలీషేర్‌ఖాన్, ఇండియన్ బ్యాంకు చిత్తూరు మేనేజర్ మురళీకృష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు ప్రాణవాయువు సంచార పశు వైద్యం



సంచార పశు వైద్యాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

వరదయ్యపాళెం: గ్రామీణ ప్రాంత పశువుల వైద్యానికి వైఎస్సార్ పశు ఆరోగ్య సేవ ప్రాణ వాయువని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. సత్యవేడుకు మంజూరు అయిన వైఎస్సార్ పశు ఆరోగ్య వాహనాన్ని గురువారం ఎమ్మెల్యే ఎంపీడీఓ కార్యాలయం వద్ద లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆనారోగ్యం బారిన పడే పశువుల వైద్యానికి సంచార పశువైద్య వాహనం ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. పాడి పశువులతోపాటు, పెంపుడు జంతువులు అనారోగ్యానికి గురైయితే 1962 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే ఇంటి వద్దకే సంచార వాహనం వచ్చి వైద్య సిబ్బంది సేవలు అందిస్తారన్నారు. ఈ వాహనంలో 35 రకాల టెస్టులు చేసే ల్యాబ్ సౌకర్యం, ప్రాథమిక వైద్య సేవలు, మైనర్ సర్జరీలు చేసుకునే వెసులుబాటు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతిమ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సుశీల్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి బాలాజీరెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ రవి రెడ్డి, పశువైద్యశాఖ ఏడీ భాస్కర్ పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ భవనాలు ప్రారంభం



గ్రామ సచివాలయం

పిచ్చాటూరు: మండలంలోని గోవర్ధనగిరిలో రూ.85 లక్షలతో నిర్మించిన మూడు ప్రభుత్వ భవనాలు ప్రారంభానికి ముస్తాబయ్యాయి. వీటిని శుక్రవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, మాజీ ఎమ్మెల్సీ కందేరి జయచంద్ర నాయుడు ప్రారంభించనున్నారు.రూ.43 లక్షలతో సచివాలయ భవనం, రూ.22 లక్షలతో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, రూ.20 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని నిర్మించారు. భవనాల ప్రారంభం అనంతరం గోవర్ధనగిరిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొంటారు.

ఆస్పత్రి ఆవరణలో ఆకతాయిల ఆగడాలు





ఆస్పత్రి ఆవరణలో ఖాళీ మందు బాటిళ్లు, ఆకతాయిలు ధ్వంసం చేసిన తలుపు అద్దం

నగరి: మండలంలోని బుగ్గ అగ్రహారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో రాత్రిపూట ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయి. ఆస్పత్రికి వెళ్లే రోడ్డుపై పలువురు మద్యం సేవించి బాటిళ్లను పడేసి వెళుతున్నారు. ఆస్పత్రి తలుపు అద్దాలు బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టారు. దీనిపై మెడికల్ ఆఫీసర్ రమేష్ మాట్లాడుతూ ఆకతాయిలు రోడ్డుపై మద్యం ఖాళీ బాటిళ్లు పడేయడం, పగలగొట్టి ఎక్కడంటే అక్కడ వేస్తుండడంతో రాత్రిపూట ఆస్పత్రికి వచ్చే పేషంట్లకు ఇబ్బందికరంగా మారుతోందన్నారు. రాత్రిళ్లు పోలీసులు ఆస్పత్రి ఆవరణలో నిఘా పెట్టి ఆకతాయిల ఆటకట్టించాలని కోరారు. ఆస్పత్రి ఆవరణలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.

క్రికెట్ విజేత జ్యోతీష్ లెవన్



విజేత జట్టుకు ట్రోఫీని అందిస్తున్న అతిథులు

నగరి : నగరి డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన నగరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో జ్యోతీష్ లెవన్ జట్టు విజేతగా నిలిచింది. నగరి లెవన్ ద్వితీయ స్థానంలో, తడుకుపేట లెవన్, డేంజర్ లెవన్ జట్టు తృతీయ, చతుర్థ స్థానాల్లో నిలిచాయి. గురువారం బహుమతులను ప్రదానం చేశారు. ప్రభుత్వాస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ బాలకృష్ణనాయక్, ఆర్‌ఎంవో గోపాల్, ఫాదర్ జలస్టిన్, అమీర్‌బాషా ముఖ్య అతిథులుగా విచ్చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. వారు మాట్లాడుతూ క్రీడా పోటీలతో ఐక్యత పెంపొందుతుందన్నారు. ప్రథమ బహుమతిగా ట్రోఫీతో పాటు రూ.30 వేలు నగదు, ద్వితీయ బహుమతిగా ట్రోఫీతో పాటు రూ.20వేలు నగదు, 3వ బహుమతిగా రూ.10వేలు, 4వ బహుమతిగా రూ. 5వేలు అందించారు. ప్రథమ, తృతీయ, చతుర్థ బహుమతిని అమృత రాజ్ అనే దాత స్పాన్సర్ చేయగా, ద్వితీయ బహుమతిని నగరి అంబేడ్కర్ సంఘం, కానిస్టేబుల్ బాలాజీ సంయుక్తంగా స్పాన్సర్ చేశారు.